# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 309 పేజీలు - 6 ఆదివారం 29 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## అన్ని సేవలు కలిపి
# డిజిటల్ కార్డులు

- రేసన్ కార్డు వివరాల ఆధారంగా రూపకల్పన
- మహిళల పేరుతో జారీకి సిఎం రేవంత్ ఆదేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 28 :** ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డుల స్థానంలో అన్ని సేవలనూ కలిపి ఒకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై సిఎం రేవంత్ సమీక్షించి పథకాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని సూచిచారు. ఈ క్రమంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ, విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసే ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలున్నింటినీ కార్డు వెనుక పొందుపర్చాలని

వివరాలు 2లో



- బిజెపి పాలన కోరుకుంటున్న కాశ్మీర్‌లో ప్రజలు
- మూడో విడత ప్రచారాంలో ప్రధాని మోడీ

## వేర్పాటువాదం..రక్తపాతానికి
# చోటులేదు

**తొలి అక్షరం/జమ్మూ,సెప్టెంబర్ 28 :** తొలి రెండు విడతల పోలింగ్ అనంతరం జమ్మూకశ్మీర్లో తొలిసారి పూర్తి మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమైందని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ నేపథ్యంలో శనివారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ

వివరాలు 2లో

## పేదలకు న్యాయం
# దక్కేలా చూడండి

- న్యాయవ్యవస్థలోనూ కృత్రిమ మేధ అమలు
- నల్సార్ విద్యార్థులకు డిగ్రీలు, బంగారు పతకాలు ప్రదానం
- నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 28 :** దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంతో పాటు అలాంటి ఉదంతాల్లో.. కేసుల సత్వర పరిష్కారం దిశగా జాతీయ స్థాయిలో నెట్ వర్క్ ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.నల్సార్ యూనివర్సిటీ అనేక రంగాల్లో ముందంజ వేసిందని ఈ నేపథ్యంలో తన పూర్వ విద్యార్థులతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న మహిళా న్యాయవాదులు, న్యాయ విద్యార్థులతో ఓ నెట్ వర్క్ ఏర్పాటుకు కూడా కృషి చేయాలని సూచించారు. శనివారం హైదరాబాద్ లోని నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ హైకోర్టు గవర్నర్ అలోక్ అరాధే, తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బంగారు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. న్యాయవాదులు అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం అందించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సంపన్నులకు లభించే న్యాయం నిరుపేదలకు లభించకపోవడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో మంచి మార్పు రావాలని ఈ మార్పును మీతరం న్యాయనిపుణులు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. చంద్రగుప్త మౌర్య కాలంలోనే ఆయన మంత్రి చాణక్యుడు తన ప్రసిద్ధ గ్రంథం అర్థశాస్త్రంలో ప్రతి 10 గ్రామాలకు ముగ్గురు

వివరాలు 2లో

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా
# పునరుద్ధరిస్తాం

- ఎన్నికల ప్రచారంలో ప్రియాంక హామీ




## మూసీ సుందరీకరణలో రేవంత్ రెడ్డి
# ఘరానా మోసం

- మూడింతలు అంచనాల పెంపు వెనక కుట్రలు: కెటిఆర్




## కాంగ్రెస్‌లో బిసిలకు పెద్దపీట

- త్వరలోనే కార్యవర్గం కూర్పుపై చర్చిస్తా
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




## హైడ్రా అంటే
# భద్రత.. భరోసా

- హైడ్రాను బూచిగా చూపి తప్పడు ప్రచారం
- ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే
- హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు
- కబ్జాల వెనక ఎందరో పెద్దలు ఉన్నారు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ




## మూసీలో పారుతున్న
# పేదల కన్నీళ్లు

పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలా సాధ్యం: మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు




## మూసీ నిర్వాసితుల్ని
# అన్ని విధాలుగా ఆదుకుంటాం

- మూసీ సుందరీకరణతో మారనున్న భాగ్యనగరం
- వర్షాకాలంలో వరదలు రాకుండా విస్తరణ
- ఇప్పటికే ప్రణాళికలు రూపొందించిన ప్రభుత్వం
- కార్పోరేషన్ ఎండి దానకిశోర్ వెల్లడి



## కేబీఆర్ పార్కు చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధి

### రూ.826 కోట్ల ప్రాజెక్టుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** నగరంలోని కేబీఆర్ పార్కు చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్లను అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదముద్ర వేశారు. ఇటీవల ఆరు జంక్షన్ల అభివృద్ధి నమూనా వీడియోలను జీహెచ్‌ఎంసీ విడుదల చేసింది. హెచ్‌సీఐటీఐ ప్రాజెక్టులో భాగంగా వీటిని రెండు ప్రాజెక్టులుగా జీహెచ్‌ఎంసీ అభివృద్ధి చేయనుంది. మొదటి ప్యాకేజీలో రూ.421 కోట్లతో జూబ్లీహిల్స్ చెక్ పోస్టు జంక్షన్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ అభివృద్ధి చేయనున్నారు. రెండో ప్యాకేజీలో రూ.405 కోట్లతో రోడ్ నెం.45 జంక్షన్, ఫిల్మ్ నగర్ జంక్షన్, మహారాజా అగ్రసేన్ జంక్షన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ల అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించారు.

## అక్రమంగా బంగారం తరలిస్తున్న ముఠా అరెస్ట్

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** కోయం బత్తూరు నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా బంగారం తరలి స్తున్న ముఠాను డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 4.7 కేజీల విదేశీ బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రోడ్డు మార్గం ద్వారా విదేశీ బంగారాన్ని తీసుకొస్తున్నారన్న సమాచారంతో నగర శివారులోని రాయికల్ టోల్ వద్ద కారును అడ్డుకొని అధికారులు సోదాలు చేశారు. కారు హ్యాండ్ బ్రేక్ దిగువన ప్రత్యేకంగా తయారు చేసిన క్యావిటీ లో బంగారం దాచినట్టు గుర్తించారు. బంగారం తరలిస్తున్న ముగ్గురి పైనా కస్టమ్స్ చట్టం 1962 నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసిరిమాండ్‌కుతరలించామనిడీఆర్ఐ అధికారులు వెల్లడించారు.

## అన్ని సేవలు కలిపి డిజిటల్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ డేటా ఆధారంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం కుటుంబాలను నిర్ధారిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ 3వ తేదీ నుండి పైలెట్ ప్రాజెక్ట్‌గా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ కార్డులోనే రేషన్, ఆరోగ్య, ఇతర పథకాలకు సంబంధించి లబ్దిదారుల వివరాలు ఉంటాయని పేర్కొన్నారు.మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, అధికారులు పాల్గొన్నారు.

## మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

**- పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలా సాధ్యం**

**- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** మూసీ నది సుందరీకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి వేల మందిని నిరాశ్రయులను చేస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో నిర్మించుకున్న ప్లాట్లన్నీ కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే రిజిస్ట్రేషన్ చేయబడ్డాయని హరీశ్‌రావు గుర్తు చేశారు. గాంధీ ఆస్పత్రి వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల హయాంలో వారి ప్లాట్లు రిజిస్ట్రేషన్లు అయ్యాయి. ఈ ఇండ్లలో నివసిస్తున్న వారు కరెంట్ నల్లా బిల్లులు కడుతున్నారు. నది పరివాహక ప్రాంతంలో 40 ఏండ్ల నుంచి జీవిస్తుంటే నేలమట్టం చేసే అధికారం నీకు ఎవరిచ్చారు..? మూసీ సుందరీకరణ పేరుతో వేల మందిని నిరాశ్రయులను చేస్తున్నవ్ అని హరీశ్‌రావు మండిపడ్డారు.నీ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. నిర్వాసితుల ఇండ్లు తీసుకోవాలంటే నష్ట పరిహారం చెల్లించి, కొత్తగా డబుల్ బెడ్రూం ఇవ్వాలని ఉంది. జీవనోపాధి కింద రూ. 5 లక్షలు ఇవ్వాలని నీ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 2013 చట్టం చెబుతుందని హరీశ్‌రావు గుర్తు చేశారు.పేదలను ఒప్పించి చేయాలి తప్పా.. ఈ బెదిరింపులు సరికాదు. శని, ఆదివారాల్లో కూలగొట్టే ప్రయత్నాలు చేయడం మూర?త్వం. సీఎంగా పేదలకు సహాయం చేయ్.. కన్నీళ్లు పెట్టించకు. లక్షలాది మంది నిద్ర పోని పరిస్థితి తెచ్చావ్.. భయభ్రాంతులకు గురి చేస్తున్నవ్.. ప్రజలకు ఇచ్చిన హామీలు చేయ్.. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్రజల హక్కులను కాపాడాలి. బలవంతంగా ఖాళీ చేస్తామంటే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదు. ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు.. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. జీవించి పోరాడాలి. పోరాడి సాధించుకోవాలి.. ప్రాణాలు తీసుకోవద్దు అని హరీశ్‌రావు బాధిత కుటుంబాలను విజ్ఞప్తి చేశారు.



## పేదలకు న్యాయం దక్కేలా చూడండి

(మొదటి పేజీ తరువాయి)

న్యాయమూర్తుల బెంచ్ ఉండాలని చెప్పారని, అర్థశాస్త్రంలో సామాజిక న్యాయం గురించి ఎన్నో అంశాలు ప్రస్తావించారన్నారు. కేసులు పరిష్కారం అయ్యే వరకు జడ్జీలు, పిటిషనర్ల మధ్య ఎలాంటి ప్రైవేట్ సంభాషణలు ఉండకూడదని చెప్పారన్నారు. మన దేశంలో న్యాయ సంప్రదాయాలు ఎంతో ఉన్నతమైనదని, న్యాయం కోసం మహాత్ముడు పోరాటం చేశారన్నారు. పేద రైతులకు ఇండిగో వ్యాపారుల నుంచి జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ చంపారన్ ఉద్యమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. నల్సార్ విశ్వవిద్యాలయం కృత్రిమ మేధ (ఏఐ)ను ఒక అధ్యయనాంశంగా గుర్తించి, ఈ రంగంపై దృష్టి సారించడం సంతోషదాయకమన్నారు. ఇక్కడ జంతు న్యాయ కేంద్రం ఏర్పాటు తనకెంతో సంతోషం కలిగించిందని, దాదాపు రెండు దశాబ్దాల కిందట నేను ఒడిషా మత్స్య-జంతు వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన రోజులు నాకు గుర్తుకొస్తున్నాయన్నారు.

## మూసీ సుందరీకరణలో రేవంత్ రెడ్డి ఘరానా మోసం



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 28 :** మూసీ సుందరీకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ఘరానా మోసానికి దిగారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు( ఆరోపించారు. మూసీ సుందరీకరణకు అంచనాలు అమాంతంగా ఎందుకు పెంచారని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. రూ.50 వేల కోట్ల అంచనాలను రూ.1.50 లక్షల కోట్లకు ఎందుకు పెంచారన్నారు. మూసీ ద్వారా ఎంత మందికి తాగునీరు, సాగునీరు ఇస్తారని ప్రశ్నించారు. ' మొన్న.. 50 వేల కోట్లు అయితదన్నరు. నిన్న.. 70 వేల కోట్లు వెచ్చిస్తామన్నరు. నేడు.. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామంటున్నరు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 80 వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా గగ్గోలుపెట్టింది కాంగ్రెస్. మరి.. సుందరీకరణకే.. రూ.లక్షా యాభై వేల కోట్లా..! పదిహేను పక్కన ఇన్ని సున్నాలా..!! ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో.. మురిసే రైతులెందరు..! నిల్వ ఉంచే టీఎంసీలెన్ని..! సాగులోకి వచ్చే ఎకరాలెన్ని..!!లండన్ లోని థేమ్స్ లాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏంటి ? గేమ్ ఎ÷-లాన్ ఏంటి ?? మూడింతలు పెంచిన మూసీ అంచనా వ్యయం కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యం. త్తటెడు మన్ను తీయకముందే.. కోట్లు తన్నుకుపోయే కుట్రకు తెరతీస్తే భరించం. 'మూసీ రివర్ ఫ్రంట్' పేరిట..బ్యాక్ డోర్ లో జరుగుతున్న బాగోతాన్ని తెలంగాణ సమాజం అనుక్షణం గమనిస్తోంది. కుంభకోణాల కాంగ్రెస్ కు కర్రుగాల్చి వాతపెడుతుంది' అని కేటీఆర్ హెచ్చరించారు.మూడింతలు పెంచిన అంచనా వ్యయం కాంగ్రెస్ ధన దాహానికి సజీవసాక్ష్యం' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

- మూసీ సుందరీకరణతో మారనున్న భాగ్యనగరం
- వర్షాకాలంలో వరదలు రాకుండా విస్తరణ
- ఇప్పటికే ప్రణాళికలు రూపొందించిన ప్రభుత్వం
- కార్పోరేషన్ ఎండి దానకిశోర్ వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 28 :** మూసీ నది ప్రక్షాళన కోసం ఆ నది పరివాహక ప్రాంతంలో ఉన్న నివాసితులను వేరే ప్రాంతాలకు తరలిస్తున్న సంగతి తెలిసిందే. అయితే మూసీ నదిలో ఉన్న ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిశోర్ కీలక సమాధానం ఇచ్చారు.ఎంజీబీఎస్ వద్ద మూసీలోనే మెట్రో రైలు స్టేషన్ నిర్మించారు. దాని పరిస్థితి ఏంటని దాన కిశోర్‌ను మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. దాన కిశోర్ స్పందిస్తూ.. మూసీలో ఉన్న ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ గురించి కూడా చర్చించి తగిన రీతిలో స్పందిస్తాం. ఈ మెట్రో స్టేషన్‌పై ఎన్జీవోలు కూడా మమ్మల్ని అడిగారు. అది కొంచెం సిరీయస్ అంశం. ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు దాన కిశోర్.ప్రయివేటుకు సంబంధించిన అక్రమణలను తొలగిస్తున్నారు కదా.. మరి గవర్నమెంట్ ఆస్తుల విషయంలో గవర్నమెంట్ ఎలా రియాక్ట్ కాబోతుందన్న ప్రశ్నకు.. పై స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఎన్జీవోలు కూడా అదే అడిగారు. దీనిపై తప్పకుండా సరైన సమయంలో స్పందిస్తాం అని దాన కిశోర్ బదులిచ్చారు.

## హైడ్రా అంటే భద్రత..భరోసా

- హైడ్రాను బూచిగా చూపి తప్పడు ప్రచారం
- ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే
- హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు
- కబ్జాల వెనక ఎందరో పెద్దలు ఉన్నారు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. హైడ్రా అంటే భరోసా, బాధ్యత.. దీనిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయొద్దని ఆయన సూచించారు. మూసీ, హైడ్రాపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఏవీ రంగనాథ్ మాట్లాడారు.కొన్ని కట్టడాలను కూల్చితే హైడ్రా బాగా పని చేస్తుందని కితాబిచ్చారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే సీఎం హైడ్రాను తీసుకొచ్చారు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను అసలు కూల్చలేదు. ఇటీవల కూకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలను కూల్చేశాం. ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయలేదు. అక్రమ కట్టడాలను మాత్రమే కూల్చివేశాం అని రంగనాథ్ పేర్కొన్నారు.అమీన్‌పూర్‌లో ప్రభుత్వం భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్‌పూర్‌లో గతంలో ఓ హాస్పిటల్‌ను కూల్చినా మళ్లీ నిర్మించారు. అమీన్‌పూర్‌లో హాస్పిటల్‌ను కూల్చేశారని ప్రచారం చేస్తున్నారు. అమీన్‌పూర్‌లో కూల్చిన ఆస్పత్రిలో రోగులెవరూ లేరు.. వీడియో రికార్డు కూడా చేశాం అని పేర్కొన్నారు.హైడ్రా మీద భయంతో బుచ్చమ్మ అనే వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుంది. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసి చాలా బాధపడ్డాను. బుచ్చమ్మను కొందరు భయపెట్టారు. హైడ్రా అంటే భరోసా, బాధ్యత.. దీనిని బూచిగా చూపించొద్దు. సరైన సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇప్పుడు కాకపోతే, ఇంకెప్పుడు చెరువులు, నాళాలను కాపాడుకోలేం అని రంగనాథ్ తెలిపారు.పరిశుభ్రమైన వాతావరణం అనేది రాజ్యాంగంలో భాగం. పరిశుభ్రమైన వాతావరణం జీవించే హక్కులో భాగం. ప్రభుత్వ ఆస్తులను రక్షించాలని రాజ్యాంగంలో పేర్కొన్నారు. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. అసదుద్దీన్ ఓవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతుందనే వాటిపై చర్యలు తీసుకోలేదు. అక్రమ కట్టడాలపై వెనుక పెద్దవాళ్లు ఉన్నారని రంగనాథ్ పేర్కొన్నారు.

## వేర్పాటువాదం..రక్తపాతానికి చోటులేదు

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఉగ్రవాదం, అవినీతి అంశాలకు సంబంధించి కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీపై విమర్శలు గుప్పించారు. మొదటి రెండు విడతల పోలింగ్ సరళితో బీజేపీ తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీ సాధించడం ఖాయమైంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో బీజేపీ గెలుపు తథ్యమైందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందని, ఇక్కడ ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని కాంగ్రెస్, ఎన్‌సీ, పీడీపీల 'మూడు కుటుంబాల' పాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలు శాంతిని కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంత మాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు శాంతిని కోరుకుంటున్నారు. తమ పిల్లలకు మంచి భవిష్యత్తును ఆశిస్తున్నాను. ఆ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు బీజేపీ పాలన రావాలని కోరుకుంటున్నారు' అని మోదీ అన్నారు. 2016 సెప్టెంబర్ 18న భారత్ చేపట్టిన సర్జికల్ దాడులను ప్రధాని గుర్తుచేస్తూ, సరిహద్దు ఉగ్రవాదంపై సర్జికల్ దాడులతో ప్రపంచానికి తాము విస్పష్టమైన సందేశం ఇచ్చామని, ఇది న్యూ ఇండియా అని, ఉగ్రవాదాన్ని సహించేది లేదని చాలా స్పష్టంగా తెలియజేశామని అన్నారు. ఉగ్రవాదులు తెగబడితే వారెక్కడున్నా మోదీ వెతికి పట్టుకుంటారనే విషయం వారికి బాగా తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం సర్జికల్ దాడులకు ఆధారాలు చూపెట్టమని ఆర్మీని నిలదీస్తోందని ప్రధాని విమర్శించారు. కాగా, అక్టోబర్ 1న జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తుది (మూడవ) విడత పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

**- ఎన్నికల ప్రచారంలో ప్రియాంక హామీ**




**తొలి అక్షరం/శ్రీనగర్,సెప్టెంబర్ 28 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని ఆ పార్టీ నేత ప్రియాంక గాంధీ వాద్రా తెలిపారు. దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రాజేయడానికి జమ్మూకశ్మీర్‌ను ఓ పావుగా భాజపా వాడుకుంటోందని ఆరోపించారు. జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో భాగంగా ఇక్కడి నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో శనివారం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మోదీ, అమిత్ షాపై విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్ పట్ల కాంగ్రెస్‌కు స్పష్టమైన విధానం ఉందని ప్రియాంక గాంధీ అన్నారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని చెప్పారు. దర్బార్ సంప్రదాయాన్ని (సీజన్ వారీగా జమ్మూ, శ్రీనగర్ మధ్య ప్రభుత్వ కార్యాలయాల మార్పిడి) పునరుద్ధరిస్తామని చెప్పారు. జమ్మూకశ్మీర్ పౌరుల హక్కులను కాపాడుతామని, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తన నాన్నమ్మ ఇందిర గాంధీకి జమ్మూకశ్మీర్‌తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆమె హత్య కావడానికి నాలుగైదు రోజుల ముందు కశ్మీర్ అందాలను చూడాలనుకుంటున్నట్లు తమతో పేర్కొన్నారని ప్రియాంక ఈ సందర్భంగా పేర్కొన్నారు. 'మీకు రాష్ట్ర హోదా కావాలంటే తమకు ఓటేయండని అమిత్‌షా అడుగుతున్నారు. వాస్తవానికి రాష్ట్ర హోదా తీసుకున్నదే వారు. ఇదెలా ఉందంటే.. టీవీ ఎత్తుకెళ్లిన వారే 'టీవీ కావాలంటే నన్ను అడగండి' అన్నట్లు ఉంది' అని ప్రియాంక గాంధీ ఎద్దేవాచేశారు. జమ్మూకశ్మీర్‌పై ప్రధాని మోదీకి ఏమాత్రం ప్రేమ లేదని, వారి సమస్యలు ఆయనకు పట్టవని విమర్శించారు. తమ రాజకీయ చదరంగంలో జమ్మూకశ్మీర్ అనేది ఒక పావు మాత్రమేనని విమర్శిచారు. దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి జమ్మూకశ్మీర్ అంశాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు.

## కాంగ్రెస్‌లో బిసిలకు పెద్దపీట

**- త్వరలోనే కార్యవర్గం కూర్పుపై చర్చిస్తా: టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** భవిష్యత్‌లో బీసీలకే ఎక్కువ సీట్లు ఇస్తామని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే టీపీసీసీ కార్యకర్గ విస్తరణ చేపడతామని.. డీసీసీ బాధ్యతలు ఎమ్మెల్యేలకు ఇవ్వాలనే ప్రతిపాదన ఉందని వెల్లడించారు. పీసీసీ కార్యకర్గ విస్తరణపై త్వరలోనే ఏఐసీసీ పెద్దలను కలుస్తామని పేర్కొన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరికలతో స్థానిక కాంగ్రెస్ నేతలు ఇబ్బంది పడుతున్నది వాస్తవమేనని.. కొత్త పాత నేతల మధ్య సమన్వయం కోసం ప్రయత్నిస్తు న్నామని చెప్పారు. మల్లన్న సాగర్ బాధితులకు న్యాయం చేయాలన్న బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మల్లన్న సాగర్ బాధితుల కన్నీళ్లు హరీష్ రావుకు కనిపించలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్ నిర్వాసితులను పరామర్శించేందుకు మేము వెళ్తే మమ్మల్ని పోలీసులు అరెస్ట్ చేయలేదా అని నిలదీశారు. మల్లన్న సాగర్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా న్యాయం చేస్తోందన్నారు. హైడ్రా, మూసీ అభివృద్ధితో సామాన్యులకు కొంత ఇబ్బందైనా.. హైదరాబాద్ మొత్తానికి లాభం జరుగుతుందని స్పష్టం చేశారు.

## స్థానిక సమస్యలపై పోరాటం చేయండి: జేపీ నడ్డా



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 28:** 15 రోజుల్లో నిర్దేశించుకున్న సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి నడ్డా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ సభ్యత్వ నమోదుపై దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు తిరుగుతున్న ఆయన.. ఇవాళ పాట్నా నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట చేరుకున్నారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు రాష్ట్ర పదాధికారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదుపై ఆరా తీశారు.తెలంగాణలో 50లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పెట్టుకోగా.. లక్ష్యానికి మించి చేయాలని దిశానిర్దేశం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి 77 లక్షల ఓట్లు, 8 ఎంపీ సీట్లు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. 77లక్షల ఓట్లు వచ్చినప్పుడు 50 లక్షల సభ్యత్వం అంత కష్టమేమీ కాదని.. అన్ని వర్గాలను కలిసి సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదుతో పాటు స్థానిక సమస్యలపై పోరాటం చేయాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం తీసుకోవాల్సిన అంశాలపై జేపీ నడ్డా ఆరా తీసినట్టు సమాచారం.

# రాజకీయ కుట్రలో భాగమే మంత్రి పొంగులేటి శీనన్నపై ఇడి సోదాలు

### - కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మధు రెడ్డి



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 28:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ప్రజల ఆరాధ్య దైవం.పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇళ్ళు , కార్యాలయాలపై 16 చోట్ల ఈడీ దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ. నట్లు కౌసల్య దేవి పెళ్లి కాంగ్రెస్.గ్రామ పార్టీ అధ్యక్షులు మధు రెడ్డి అన్నారు అనంతరం శనివారం తొలి అక్షరంతో ఆయన మాట్లాడుతూఇది బిజెపి – బీఆర్ఎస్ రాజకీయ కుట్రలో భాగమేనని.ప్రజా అభిమానం కల నేతను డైరెక్ట్ గా ఎదుర్కొనలేక ఇలా దుశ్చర్యలకు పాల్పడటం సరైన పద్ధతి కాదని, ఇటువంటి హేయమైన రాజకీయాలకు ప్రజలు రాబోవు రోజుల్లో తగిన బుద్ధి చెప్పుతారు.ప్రజా అభిమానం కల పొంగులేటి శీనన్న నేటి రాజకీయాల్లో కడిగిన ముత్యం లాంటివాడు అలాంటి గొప్ప వ్యక్తిని రాజకీయంగా ఇబ్బంది పెట్టడం వల్ల సాధించేదేమి ఉండదు.ఇదంతా ప్రతిపక్షాల కుట్రలో భాగమేనని ఇటువంటి నీచ అప్రజాస్వామిక రాజకీయాలను తీవ్రంగా కండించినట్లు ఆయనతెలిపారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం..



**తొలి అక్షరం న్యూస్/చెన్నారావుపేట,సెప్టెంబర్ 28:** పాపయ్యపేట BC కాలనీ చెందిన మా చిరకాల మిత్రుడు చిరుత అనిల్ అకాల మరణం చెందడం జరిగింది, కావున తమవంతు సహాయంగా BC కాలనీయువకులు, మిత్రులుఉప్పరి వెంకటేశ్వర్లుఅన్నెబోయిన అనిల్ కొత్తపెల్లి క్రిష్ణ అన్నెబోయిన సునీల్ సయ్యద్ పాషా గద్దం రాజు కొత్తపెల్లి రాజు ఉప్పరీ అఖిల్ గంప రాజు గంప కిరణ్ అలేటి వెంకటేశ్వర్లు.పెండ్యాల పూర్ణ మొర్రి సంతోష్ షేక్ ఖాజా పాషా షేక్ ఆంజాత్ పాషా డ్యాగల అశోక్ అంగిరవికల వెంకటేశ్వర్లు తదితరులు కలిసి మృతుని కుటుంబానికి8000రూ.ల ఆర్థిక సాయం చేయడం జరిగినది.

# మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్‌కు పితృ వియోగం

### - పరమర్శించిన బాల్య మిత్రులు





**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్.28:** నర్సింహులపేట మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు రామన్న గూడెం గ్రామానికి చెందిన మహబూబ్ ఖాన్ తండ్రి అనారోగ్యం తో మరణించగా మహబూబ్ ఖాన్ బాల్య మిత్రులు 1987–88 టెన్త్ బ్యాచ్ చెందిన గౌని ఉపేందర్, జినుకల వెంకట్రాం నర్సయ్య, ఈరగాని ముత్తయ్య, కొండ చిన్న వెంకన్న, అల్లిపురపు శ్రీనివాస్ రెడ్డి, చక్రధర్, మాణిక్యం, కృష్ణయ్య మరియు పొన్నం సురేష్ తదితరులు మహబూబ్ ఖాన్ ఇంటికి వెళ్ళి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమం లో వారితో పాటు స్థానిక ఎస్. ఐ యం సురేష్, కాంగ్రెస్ బ్లాక్ సమితి అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుండగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారిణికి అభినందన

**తొలి అక్షరం/మరిపెడ, సెప్టెంబర్ 28:** మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి గాదె. అనితదేవిని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ నేతృత్వంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ బాధ్యులు గండి కరుణాకర్, దోమల లింగయ్య, సునీల్, బాయగాని. రాంమోహన్, గుగులోత్. వెంకన్న, గుండ్ల.వెంకన్న,సిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



# పిడిఎస్యు 50 వసంతాల సభను విజయవంతం చేయండి

### - పిడిఎస్యు తొర్రూరు డివిజన్ కార్యదర్శి గొడిశాల మనోజ్



**తొలి అక్షరం/నరసింహులపేట, సెప్టెంబర్ 28:** నరసింహులపేట మండల పిడిఎస్యు ఇన్చార్జి అజ్మీర సంతోష్ ఆధ్వర్యంలో పిడిఎస్యు 50 వసంతాల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ అక్టోబర్ 24వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పిడిఎస్యు 50 వసంతాల సభను విజయవంతం చేయాలని మేధావులు,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జార్జిరెడ్డి,జంపాల ఆశయ సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు.విద్యారంగ సమస్యను పరిష్కరించడంలో పిడిఎస్యు ఎల్లప్పుడూ అగ్రభాగాన ఉండేదని అదేవిధంగా నేటి విద్యా రంగంలో వచ్చిన అనేక మార్పులకు పిడిఎస్యు పోరాటమే కారణం అన్నారు,ప్రభుత్వాలకు తలవంచకుండ విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటం చేస్తున్న ఏకైక సంఘం పిడిఎస్యు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మానస,రేష్మ,నవ్య,అఖిల,శ్రీదేవి, సుశిత, కుమార్, తరుణ్, శ్రీనాథ్,వీరన్న,శివ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 117వ జయంతి

### - అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో...



**తొలి అక్షరం/తోరూర్ రూరల్, సెప్టెంబర్ 28:** భగత్ సింగ్ 117 వ జయంతి కార్యక్రమం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ధగ్గర స్థానిక అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మంగళపెల్లి సుధాకర్ అధ్వర్యం లో నిర్వహించడం జరిగింది భగత్ సింగ్ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఢిల్లీ వీధులో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచిన విప్లవ ధృవతార అని కొనియాడారు అలజడి మా జీవితం ఆందోళన మా ఊపిరి అని స్వాతంత్ర్యం పోరాటంలో కీలక పాత్ర పోషించాడ ని బ్రిటిష్ వారిని సైమన్ కమిషన్ ఎదురుంచడంలో నిప్పుకణం మరి స్వాతంత్ర్య ఉద్యమన్ లో 21 సంవత్సరాల కే వీర మరణం పొందిన మహనీయుడు అని కొనియాడటం జరిగింది ఈ కార్యక్రమం లో మంగళపెల్లి డా"యాకయ్య, మంగళపెల్లి రామస్వామి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మంగళపెల్లి శ్రీకాంత్, త్యాగరాజ్, గుడెల్లి దయాకర్, మంగళపెల్లి విద్యాకర్, రంజిత్,కృష్ణ,బి .వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్‌ని కలిసిన వ్యాపారుల ప్రతినిధులు

### - నూతన చైర్మన్ గంట సంజీవరెడ్డికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన వ్యాపారుల ప్రతినిధులు



**తొలి అక్షరం/కేసముద్రం,సెప్టెంబర్ 28:** కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో మండలంలోని కల్వలలో గ్రామంలో తన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు వోలం ప్రభు కిరణ్ ఆధ్వర్యంలో వ్యాపారులు నూతనంగా చైర్మన్ గా గంట సంజీవరెడ్డి నియామకమైనందుకు ఆయనకు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వోలం ప్రభు కిరణ్ మాట్లాడుతూ మార్కెట్ నిర్వహణలో నూతన చైర్మన్, పాలకమండలి తమకు సహకారం అందించాలని కోరారు. అలాగే తాము కూడా నూతన మార్కెట్ పాలకమండలికి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యాపారులు శ్రీరాం కిరణ్, గార్లపాటి ప్రదీప్, కొడకండ్ల సంపత్ రెడ్డి, కొత్తకొండ ఆకాష్, మచ్చిక అశోక్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, ఓరుగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తొర్రుర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

### - డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలి






**తొలి అక్షరం/తొరూర్, సెప్టెంబర్ 28 :** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ తొర్రుర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5%వా% అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు.వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు.అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తొర్రుర్ సీఐ జగదీష్, ఎస్.ఐలు ఉపేందర్, రామ్ జీ,ట్రైనీ ఎస్.ఐ కృష్ణ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గార్ల మండలాల్లో విస్తృత ఆకస్మిక పర్యటనలు

### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం/మహబూబాబాద్, సెప్టెంబర్ 28:** గుంపెల్లగూడెం, అంగన్వాడి కేంద్రం, మెడికల్ క్యాంపు,గార్ల మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎస్సీ బాయ్స్ హాస్టల్, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, పల్లె దవాఖాన, ములకనూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్, మండల ప్రజా పరిషత్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు, పౌష్టిక ఆహారం లోపం కలిగిన పిల్లలకు, పౌష్టిక ఆహారం అందించాలని,షెడ్యూలు ప్రకారం వారికి కావలసిన పౌష్టిక ఆహారాన్ని (న్యూట్రిషన్ ఫుడ్) అందించాలన్నారు, ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో సీజనల్ వ్యాధులకు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా వైద్య క్యాంపులు నిర్వహించాలన్నారు, ఇంటింటి సర్వే నిర్వహించి ఫీవర్ తో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి వారికి మందులు అందించాలని, ముందస్తు అవగాహన కల్పించాలని అన్నారు, వసతి గృహాలలో మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ భోజనం అందించాలని సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపల్స్ ,నిత్యం పిల్లలను గమనిస్తూ ఉండాలని, వైద్య ఆరోగ్యశాఖచే వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు నాణ్యమైన, మధ్యాహ్నం భోజనం, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలన్నారు, మన ఊరు–మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అన్ని పనులను వెంటనే పూర్తి చేయాలి అన్నారు. పాఠశాలల్లోని క్లాస్ రూమ్, వంట గదులను, డైనింగ్ హాల్, తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.జిల్లాలో వైద్యం, విద్య, ఆరోగ్యం, సానిటేషన్, లపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, ఈ కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత వైద్య సిబ్బంది, స్త్రీ సంక్షేమ శాఖ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్స్ ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలి

### - ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను స్వతంత్ర సమరయోధులుగా గుర్తించాలి



**తొలి అక్షరం/కేసముద్రం, సెప్టెంబర్ 28:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించినట్లు ఉద్యమకారులకు హామీ ఇచ్చిన 250 గజాల స్థలం , గౌరవ వేతనం, స్వాతంత్ర్య సమరయోధులు గా గుర్తించాలని తదితర హామీల అమలుకోసమై సిఎం సలహాదారులు వెం నరేందర్ రెడ్డి ,మహబూబాద్ ఎంపీ కోరిక బలరాం నాయక్ లను క్రతేరియట్ లో కలిసి మెమొరాండం సమర్పించడం జరిగింది, ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో మహబూబాద్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేసిన కళాకారుడు తరాల సంపత్ గారిని సన్మానించి , హామీల అమలుకోసం కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారు.స్పందన పట్ల ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు చాగంటి కిషన్, గౌరవ అధ్యక్షులు మాంకల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్.ఖాదర్, కోశాధికారి దామరకొండ ప్రవీణ్, దస్రు నాయక్, కన్నె యాకయ్య, జటోత్ హరీష్ నాయక్, గందేసిరి సోమన్న, దండు శ్రీను, బండారి గోపి, పింగిలి శ్రీనివాస్,బాల్ మోహన్, సోమరపు వెంకటయ్య, వేం నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో భగత్ సింగ్ జయంతి



**తొలి అక్షరం/కేసముద్రం, సెప్టెంబర్ 28:** ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల లో దేశ స్వాతంత్రం కోసం అతిపిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడి ప్రాణ త్యాగం చేసిన అమరవీరుడు భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, భగత్ సింగ్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మరియు ఉపాధ్యాయులు పూలమాలవేసి సత్కరించి నివాళులర్పించడం జరిగింది. ఇదే కార్యక్రమంలో నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులంతా భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని, దేశభక్తి కలిగి ఉండాలని, జీవిత చరిత్రను చదవాలని, పేర్కొన్నారు.మహనీయుల జీవిత చరిత్ర ద్వారా చాలా విషయాలు తెలుస్తాయని, అవి విద్యార్థుల జీవితానికి ఉపయోగపడతాయని, క్రమశిక్షణతో మెలగడానికి దోహదపడతాయన్నారు. భగత్ సింగ్ నిరంతరం అధ్యయనం చేసేవారని, కొద్ది సమయంలోనే చాలా పుస్తకాలు చదివారని, వారి అడుగుజాడలో నడిచి పుస్తక పఠనం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆలోచన విధానాన్ని ఆచరించి, సమాజం సేవలో భాగస్వామ్యం కావడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఆ ర్ .ఏకాంబరం, ,తండా సదానందం, ఎం యాకాంబరం, రాగి బిక్షపతి, వేముల నాగేందర్, బి.బాలశౌరెడ్డి, వి రాజేంద్ర చారి, కే రాములు, ఎం శ్రీనివాస్, కే పార్వతి,ఎండి జుబేర్ అలీ, ఫిజికల్ డైరెక్టర్:కొప్పుల శంకర్, వి రాము, ఏ సునీల్, ఎస్ రాధా కాంప్లెక్స్ సిఆర్పి ఉదయ్, ఆఫీస్ సబార్డినేట్ యు నవీన్ , లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**తొలి అక్షరం/పెద్దవంగర, సెప్టెంబర్ 28:** మండలంలోని , ఉప్పరగూడెం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం సోమయ్య ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాను అన్నారు ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ శ్రీరామ్ సంజయ్. దుంపలా సమ్మయ్య.పటేల్ నాయక్.మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై చోద్యం చూస్తున్న కేంద్రం

**- దేశంలో 90 శాతం ఆదిపత్య కులాలే అధిపతులు**

**- బీసీ విభజనపై ఎన్నాళ్ళు ఈ వెన్నుపోట్లు**

**- డ్యాగల శ్రీనివాస్ జిల్లా వర్కింగ్ కమిటి ఇంచార్జ్**



**తొలి అక్షరం/నర్సంపేట, సెప్టెంబర్ 28:** నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ..బీసీ రిజర్వేషన్లపై న్యాయ సమస్యలను పరిష్కరించకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చోద్యం చూస్తోందని శనివారం జరిగిన బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరయ్యారు.ఈ సమావేశంలో డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమకు అవసరమైన అంశాల కోసం భారత రాజ్యాంగాన్ని సవరించడానికి సిద్ధంగా ఉంటుంది కానీ బీసీల అవసరం కోసం మాత్రం ఎప్పుడు సిద్ధంగా ఉండదు అని ప్రశ్నించారు.బీసీ లు సామాజికంగా, విద్యాపరంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారే తప్ప ఎటువంటి పరిష్కారం దిశగా చూసిన దాఖలాలు కనపడటం లేదని విమర్శించారు.భారత రాజ్యాంగం ఆర్టికల్ 15 (4 ), 15 (5 ), 16 (4) ప్రకారం బీసీ కులాలను సామాజికంగా విద్యాపరంగా వెనకబడిన తరగతులుగా గుర్తించారే కానీ వెనుకబడిన తరగతులకు ఎటువంటి సరైన న్యాయం జరుగుతుందా అనే విషయాన్ని ప్రభుత్వాలు పెద్ద మనసుతో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీనివాస్ సూచించారు. 2019లో మోడీ ప్రధాని అయిన తర్వాత ఆధిపత్య కులాల కోసం ఈడబ్ల్యూఎస్ అమల్లోకి తీసుకొచ్చి 10 శాతం రిజర్వేషన్లు కల్పించారు కదా నేను కూడా బీసీనే కదా అని మోడీ అనుకుంటే బీసీలకు న్యాయం చేయలేరా అని డ్యాగల శ్రీనివాస్ ప్రశ్నించారు. మోడీ మాత్రం తాను బీసీనని చెప్పుకుంటున్నాడు తప్ప బీసీలకు అండగా నిలబడడానికి ముందుకు రాకపోవడం బీసీ లను వెన్నుపోటు పొడవడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో 90 శాతం సంపదకు యజమానులుగా కొనసాగుతున్న ఆదిపత్య కులాలకు రిజర్వేషన్లు కల్పించిన బిజెపి ప్రభుత్వం బీసీల కోసం మాత్రం అడ్డపుల్ల వేస్తూనే ఉందని మోడీ నిజంగా బీసీ అయితే బీసీల సంక్షేమానికి శ్రీకారం చుట్టాలని లేదంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ రాజకీయ భవితవ్యాన్ని బీసీలు ఎండగట్టక తప్పదని డ్యాగల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురిమిళ్ల రమేష్, చెన్నూరి రవి, మరుపల వీరస్వామి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్ కొలిపాక సుధాకర్, సంకటి మల్లయ్య, నెక్కొండ మండల నాయకులు మర్రి క్రాంతి కుమార్, కలకొండ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కుల జన గణనకై ప్రచారోద్యమాన్ని నిర్వహించి హిందుత్వ ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

**- సీపీఐ (ఎంఎల్) న్యూడెమో కేసముద్రం, తొర్రూర్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి శివారపు శ్రీధర్**




**తొలి అక్షరం/కేసముద్రం, సెప్టెంబర్ 28:** మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుల నిర్మూలకై పోరాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన కుల జన గణనకై గ్రామాలలో ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తూ దేశంలో బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న హిందుత్వ ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా పోరాడుదామని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేసముద్రం, తొర్రూర్ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుల నిర్మూలన ఆచారాత్మక కార్యక్రమం సబ్ డివిజన్ నాయకులు కొట్టం అంజన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేసముద్రం, తొర్రూర్ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి శివారపు శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశంలోని నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ నిర్మూలన కోసం మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావం సందర్భంగా దేశంలోని హిందుత్వ ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని కుల, లింగ వివక్షత దేశంలోని లౌకికవాదానికి, ప్రజాస్వామానికి వ్యతిరేకమని వాటి నిర్మూలన కోసం 1873 సెప్టెంబర్ 24న పూణేలో మహాత్మ జ్యోతిబాపూలే సత్యశోధక్ సమాజ్ స్థాపించారన్నారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం దళితులపై, ఆదివాసీ, ముస్లిం మైనారిటీ ప్రజలపై తీవ్రమైన దాడులు చేస్తున్న వారిని శిక్షించకుండా ప్రజలను పక్కదారి విధంగా వ్యవహరిస్తూ పరిపాలనను కొనసాగిస్తున్నారని వారు అన్నారుదళిత మహిళలపై అత్యాచారాలు హత్యలు, దాడులు పెట్రేగిపోతున్న వాటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని అన్నారు. రాష్ట్రంలో కుల జన గణన పై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ప్రజలకు బహిర్గతం చేయాలిఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు, బట్ట మేకల రాజు, ఏఐకేఎంఎస్ మండల నాయకులు అంబటి నాగమల్లు, ఐ ఎఫ్ టి యు నాయకులు ఎస్ కే జిలాని, సకినాల ఐలయ్య, ప్రవీణ్, యాదయ్య, సురేష్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న టీచర్లకు ఘన సన్మానం

**- పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేసిన కృషి మరువలేనిది**

**తొలి అక్షరం/మరిపెడ, సెప్టెంబర్ 28:** మహబూబాద్ జిల్లా మరిపెడ గాలి వారి గూడెం ప్రభుత్వ స్కూల్లో ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని మరిపెడ సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత రావు అన్నారు.గాలివారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో సుదీర్ఘ కాలంగా పనిచేసి ఇటీవల బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులు గుగులోతు వెంకన్న, లింగాల మహేష్ గౌడ్,ఫైజుద్దీన్,బాలు గార్లకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు అవిశ్రాంతంగా కృషి చేశారని,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేసిన ఉపాధ్యాయుల కృషి మరువలేనిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,గాలివారిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.వెంకన్న,బి.మురళీధర్, వీరన్న, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దీక్షకుంట అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు) సెప్టెంబర్ 28:** మండల కేంద్రంలోని దీక్షకుంట సెక్టర్ ముదిగొండ అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం సందర్భంగా సూపర్వైజర్ ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రాంతీయ తల్లులు వారి యొక్క సొంతంగా తమ ఇంటి తక్కువ ఖర్చులతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తయారు చేసుకొని రావడం జరిగింది. అంతేకాకుండా గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలకు అలాగే 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలని కలిగి ఉన్న తల్లులందరికీ పోషణ మాసం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించి చెప్పడం జరిగింది అంతే కాకుండా బిడ్డ ఎదుగుదల బాగా ఉండాలంటే గర్భం ధరించిన నాటి నుండి బిడ్డ వయసు రెండు సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు అంటే దాదాపు 1000 రోజులు చాలా ప్రాముఖ్యమని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె హేమలత కార్యదర్శి ఎండి షఫీ ఏఎన్ఎం రజిత ఏ డబ్ల్యూ టి ఎస్ విజయ లలిత వెంకటలక్ష్మి బుచ్చమ్మ ఆశా వర్కర్ శ్రీలక్ష్మి తిరుపతమ్మ ఆయాలు రాధ గ్రామస్తులు తదితరులు అందరూ పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: సురేష్ యాదవ్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు) సెప్టెంబర్ 28:** మండల కేంద్రంలోని రెడ్లవాడ గ్రామంలో నీ స్థానిక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి సురేష్ యాదవ్ సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. రెడ్లవాడ ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి ప్రహరీ గోడ, టాయిలెట్స్ ఎప్పుడో మంజూరు చేయడం జరిగినది.కానీ ఇప్పటివరకు ఆ నిర్మాణ పనులు మొదలు కాకపోవడం గమనార్హం అని దాని వల్ల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అదేవిధంగా పాఠశాల ఆవరణంలో సాయంత్రం సమయాలలో కొందరు అగంతకులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ మద్యాన్ని సేవిస్తూ మద్యం బాటిల్ని పగలగొడుతూ పాఠశాల ప్రాంగణాన్ని అస్తవ్యస్తం చేస్తూ పాఠశాలల్లోని పిల్లలకి ఇబ్బందులు తలెత్తడం జరుగుతుంది కాబట్టి ఇప్పటికైనా స్పందించి సంబంధిత అధికారులు నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని తెలియజేశారు.

## పౌష్టికాహారంతో..సంపూర్ణ ఆరోగ్యం

**- తహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో సిలార్ సాహెబ్ - ఐసిడిఎస్ సిడిపిఓ సరస్వతి అధ్యక్షతన పోషణ మాసోత్సవాలు - గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన - గర్భిణీలకు సామూహిక సీమంతాలు,చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాలు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 28:** గర్భిణులు, బాలింతలు క్రమంతప్పకుండా పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని తహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో సిలార్ సాహెబ్ ముఖ్య అతిథులుగా పాల్గొని తెలిపారు. తిరుమలాయపాలెం మండలం తిరుమలాయపాలెం గ్రామంలోని రైతు వేదిక భవనంలో ఐసిడిఎస్ సిడిపిఓ సరస్వతి అధ్యక్షతన పోషణ మాస మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్, ఎంపీడీవో మాట్లాడుతూ.. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని , చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల ఎదుగుదల, శారీరక, మానసిక వికాసం కోసం అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. అనంతరం సిడిపిఓ సరస్వతి మాట్లాడుతూ.. మండలంలోని నాలుగు సెక్టార్ల పరిధిలోని (కాకరవాయి సెక్టర్, సుబ్లేడు సెక్టార్, పాతర్లపాడు సెక్టార్, తిరుమలాయపాలెం సెక్టర్ ) అంగన్వాడి కేంద్రాలలో బాలామృతము,పప్పు,పాలు కోడిగుడ్లు మొదలైనటువంటి అన్ని రకాల సంపూర్ణ పోషకాహారం అందించడం జరుగుతున్నదని వివరించారు.అలాగే స్థానికంగా లభించే కూరగాయలను ప్రతిరోజు తప్పనిసరిగా తాజా కూరగాయలను తీసుకుంటూ తాజా ఫలాలను తీసుకోవాలని సూచించారు.ఋతువులను బట్టి వచ్చే పండ్లు జామ, నిమ్మ, బత్తాయి ,బొప్పాయి సపోటా లాంటి స్థానిక ఫలాలను తీసుకోవాలని అలాగే చిక్కుళ్ళు, అలసందలు, బఠాణీలు, బబ్బర్లు, క్యారెట్ లాంటి కూరగాయలతో పాటు తోటకూర, ఆకుకూర, బచ్చలి కూర ,పాలకూర లాంటి ఆకుకూరలు కూడా తీసుకోవాలని సూచించారు. అలాగే చిరుధాన్యాలు జొన్నలు,సజ్జలు,రాగులు, కొర్రలు లాంటి ఆహార పదార్థాలను ప్రతిరోజు తప్పకుండా తీసుకోవాలని సూచించారు.అనంతరం తిరుమలాయపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు నేతృత్వంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ ఉదయశ్రీ,ఏపీఎం అలివేలు మంగ,పంచాయతీ కార్యదర్శి సుజాత,పబ్లిక్ హెల్త్ నర్స్ నిర్మల జ్యోతి , బ్లాక్ కోర్డినేటర్ రాకేష్, ఎస్ పద్మ గీత మండల పరిధిలో నాలుగు సెక్టార్ల సూపర్వైజర్స్,అంగన్వాడీ టీచర్స్,పిల్లల తల్లులు పాల్గొన్నారు.



## ఘనంగా వాలీబాల్ కోచ్ కొమురయ్య సార్ వర్ధంతి





**తొలి అక్షరం/ఇనుగుర్తి, సెప్టెంబర్ 28:**అపర ద్రోణాచార్యుడు ప్రముఖ వాలీబాల్ కోచ్ రిటైర్డ్ స్వర్గీయ కందునూరి కొమురయ్య సార్ వర్ధంతి వేడుకను మండల కేంద్రం ఇనుగుర్తి కొమురయ్య సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇండియన్ వాలీబాల్ మాజీ కెప్టెన్ కన్నా వెంకటనారాయణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కొమురయ్య సార్ ప్రోత్సాహంతోనే వాలీబాల్ క్రీడా అభివృద్ధి చెంది ప్రాచుర్యంలోకి వచ్చిందన్నారు. ఆయన శిష్యులమైన తమతో పాటు ఎంతోమంది క్రీడలో రాణించి ఉన్నత స్థానాలకు వెళ్లారన్నారు. అంతకుమునుపు జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు కొమురయ్య సార్ విగ్రహం వద్దకు సార్ అమర్ రహే అంటూ ర్యాలీగా చేరుకున్నారు.కార్యక్రమంలో గాయత్రి అధినేత వద్దిరాజు దేవేందర్,పి ఇ టీ లు బొబ్బిలి వెంకట్ రెడ్డి, కందునూరి వెంకన్న గౌడ్, కొమ్ము రాజేందర్, పోలీస్ కందునూరి వెంకన్న,రిటైర్డ్ టీచర్ కన్న సాంబయ్య,సమాజ సేవకులు,వద్దిరాజు పెద్ద వెంకన్న,రవీంద్ర చారి,బుర్ర జంపయ్య, రాజిరెడ్డి గండు నాగన్న గౌడ్, పప్పుల వెంకన్న టీచర్ వేముల రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుట్రపూరితంగానే.. పొంగులేటిపై ఈడీ దాడులు

**- కాంగ్రెస్ నాయకులు కట్కూరు శ్రీనివాస్ రెడ్డి, మోరపాక నాగయ్య - ఈడి దాడులకు భయపడేది లేదు - కాంగ్రెస్ నేతలను భయాందోళనకు గురి చేసేందుకే ఈడీ దాడులు**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 28:** తెలంగాణలో సుపరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలపై కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరు శ్రీనివాస్ రెడ్డి, మోరపాక నాగయ్య అన్నారు. బీజేపీలో అభద్రతాభావం పెరిగిందనడానికి ప్రస్తుతం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై జరుగుతున్న ఈడి దాడులే నిదర్శనమన్నారు. దేశంలో బీజేపీ పై వ్యతిరేకత వ్యక్తం అవుతున్న వేళ కాంగ్రెస్ నేతలను భయాందోళనకు గురి చేసేందుకే ఐటి, ఈడీ, పోలీసుల దాడులను బిజెపి నేతలు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆత్మీయ బంధువు మంత్రి పొంగులేటి శ్రీనన్న పై ఎన్ని సార్లు దాడులు చేసిన ఆయన్ని, ఆయన అనుచరగణాన్ని, ఆయన వెనకున్న ప్రజా సైన్యాన్ని భయపెట్టలేరని ఆయన అన్నారు. కాళేశ్వరం సహా, అనేక అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న కేసీఆర్ అండ్కోలపై మోడీ ఈడి ని పంపగలరా అని సవాల్ విసిరారు.





# మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం ఇది

**- అర్హులకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తాం**

**- నాడు కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన రేషన్ కార్డులు నేడు మళ్ళీ కాంగ్రెస్ హయాంలోనే...**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్28:** కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతిమాట,ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే తిరుతామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని హన్మకొండ 10వ డివిజన్ జయా నర్సింగ్ కాలేజి వడ్డెర కాలనీలో రూ.15 లక్షలతో అంతర్గత రోడ్లు మరీను బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...డివిజన్ లలో ప్రతి వార్డులలో రోడ్ల నిర్మాణం,సైడ్ డ్రైన్ ల నిర్మాణం పనులు చెప్పాడుతామని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు.మంజూరు చేసిన పనులను నిర్ణత సమయంలో పూర్తి నాణ్యత ప్రమాణాలు అమలుచేస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు.డిజిటల్ రేషన్,హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,డివిజన్ అధ్యక్షుడు ఎస్. కుమార్ యాదవ్,నాయకులు మంద రాకేశ్,రామకృష్ణ, కౌటిల్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పంటలను పరిశీలించిన రైతులు

**తొలి అక్షరం/అశ్వారావుపేట, సెప్టెంబర్ 28:** మండలం లోని మల్లాయి గూడెం,పండు వారి గూడెం, దిబ్బగూడెం, రామన్నగూడెం, గ్రామాల్లోని జీవ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల క్షేత్రాలను అశ్వాపురం మండలంలోని కొమ్ముగూడెం, జగ్గారం,కోర్సవారిగూడెం, రైతులు సందర్శించారు. చెస్టెడ్ ఎన్జీవో చెందిన రైతులు జీవ వనరుల కేంద్రంలో తయారు చేస్తున్న జీవామృతం,ఘన జీవామృతం,ఘనజీవామృతం బ్రహ్మాస్త్రం వంటి కషాయం లను గురించి అడిగి తెలుసుకున్నారు. యంత్ర పరికరాలను పరిశీలించారు అనంతరం వరి, ఎకో ఫామ్ ఫండ్ దేశ వరి పంటలు కూరగాయలు కిచెన్ గార్డెన్లు సందర్శించారు. పలు అంశాలపై జీవ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు ఐ ఎఫ్ ఆర్ పి పేరు బోయిన శ్రీనివాసరావు కమిటీ అధ్యక్షులు కొర్రి మల్లయ్య అశ్వాపురం మండలం నుంచి వచ్చిన రైతులకు అవగాహన కల్పించారు.జెస్టెడ్ ఎన్జీవో ప్రోగ్రాం మేనేజర్ శేఖర్ కిరణ్ నాగరాజు జీవ రైతులు మల్లయ్య, కాంతమ్మ ముడియం సీతారాములుమీడియంసింగయ్యపలువురు రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు రూరల్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ వినతి

**తొలి అక్షరం/కరీంనగర్, సెప్టెంబర్ 28:** కరీంనగర్ శివారు శ్రీపురం కాలని నుండి బొమ్మకల్ ఫ్లైఓవర్ వరకు డివైడర్ పై పెరిగిన చెట్ల కొమ్మలు డివైడర్ దాటి దాదాపు రోడ్డుపై వరకు రావడం వలన రోడ్డు పై వెల్లె వాహన దారులకు ఇబ్బందిగా ఉంది, అలాగే యు టర్న్ తీసుకునే చోట చెట్లు విపరీతంగా పెరగడంతో యు టర్న్ తీసుకునే సందర్భాల్లో చాలా వరకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ఇట్టి పెరిగిన చెట్లను తొలగించ వలసిందిగా కోరుతున్నామని మహమ్మద్ షాహనవజ్ ఉద్దిన్ రూరల్ యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు, షైబాజ్ విన్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు రూరల్ మండల్, మోహమ్మద్ షాహనవజ్ ఉద్దీన్ ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ రూరల్ మండల్,తదితరులు పాల్గొన్నారు.



# కుట్రపూరితంగానే.. పొంగులేటిపై ఈడీ దాడులు

**- కాంగ్రెస్ నాయకులు కట్కూరు శ్రీనివాస్ రెడ్డి, మోరపాక నాగయ్య**

**- ఈడి దాడులకు భయపడేది లేదు - కాంగ్రెస్ నేతలను భయాందోళనకు గురి చేసేందుకే ఈడీ దాడులు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 28:** తెలంగాణలో సుపరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలపై కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరు శ్రీనివాస్ రెడ్డి, మోరపాక నాగయ్య అన్నారు. బీజేపీలో అభద్రతాభావం పెరిగిందనడానికి ప్రస్తుతం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై జరుగుతున్న ఈడి దాడులే నిదర్శన మన్నారు. దేశంలో బీజేపీ పై వ్యతిరేకత వ్యక్తం అవుతున్న వేళ కాంగ్రెస్ నేతలను భయాందోళనకు గురి చేసేందుకే ఐటి, ఈడీ, పోలీసుల దాడులను బిజెపి నేతలు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆత్మీయ బంధువు మంత్రి పొంగులేటి శ్రీనన్న పై ఎన్ని సార్లు దాడులు చేసిన ఆయన్ని, ఆయన అనుచరగణాన్ని, ఆయన వెనకున్న ప్రజాసైన్యాన్ని భయపెట్టలేరని ఆయన అన్నారు. కాళేశ్వరం సహా, అనేక అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న కేసీఆర్ అండ్ కో లపై మోడీ ఈడి ని పంపగలరా అని సవాల్ విసిరారు.

# జిల్లాలోని గార్ల మండలాల్లో విస్తృత ఆకస్మిక పర్యటనలు

**- గుంపెల్లగూడెం,అంగన్వాడి కేంద్రం, మెడికల్ క్యాంపు**

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్28:** గార్ల మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎస్సీ బాయ్స్ హాస్టల్, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం,పల్లె దవాఖాన, ములకనూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్, మండల ప్రజా పరిషత్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు,బాలింతలకు,పౌష్టిక ఆహారం లోపం కలిగిన పిల్లలకు,పౌష్టిక ఆహారం అందించాలని,షెడ్యూలు ప్రకారం వారికి కావలసిన పౌష్టిక ఆహారాన్ని (న్యూట్రిషన్ ఫుడ్) అందించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో సీజనల్ వ్యాధులకు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా వైద్య క్యాంపులు నిర్వహించాలన్నారు.ఇంటింటి సర్వే నిర్వహించి ఫీవర్ తో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి వారికి మందులు అందించాలని,ముందస్తు అవగాహన కల్పించాలని అన్నారు.వసతి గృహాలలో మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ భోజనం అందించాలని సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపల్స్ ,నిత్యం పిల్లలను గమనిస్తూ ఉండాలని, వైద్య ఆరోగ్యశాఖచే వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులు నాణ్యమైన,మధ్యాహ్నం భోజనం,త్రాగునీరు,విద్యుత్ అంతరాయం లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలన్నారు.మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అన్ని పనులను వెంటనే పూర్తి చేయాలి అన్నారు.పాఠశాలల్లోని క్లాస్ రూమ్, వంట గదులను, డైనింగ్ హాల్,తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.జిల్లాలో వైద్యం, విద్య,ఆరోగ్యం,సానిటేషన్, లపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని ఈ కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణ కోసం జిల్లా స్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత వైద్య సిబ్బంది, స్త్రీ సంక్షేమ శాఖ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,హాస్టల్ వార్డెన్స్ తదితరులు ఉన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**తొలి అక్షరం/వరంగల్, సెప్టెంబర్ 28:** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ఈవీఎంలను భద్రపరిచిన గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబం ధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు.ఈ తనిఖీలో నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా టీవైజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.టీ.జితేందర్ రావు జన్మదిన వేడుకలు

**- అభిమానం చాటుకున్న టీవైజేఎఫ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.పస్తం సైదులు**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్28:** టీవైజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనువుల జితేందర్ రావు జన్మదిన వేడుకలను తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.పస్తం సైదులు ఆధ్వర్యంలో శనివారంఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్కయూనియన్ వర్కిన్ జర్నలిస్ట్ లకు సమస్య వచ్చిన వెంటనే స్పందించే వ్యక్తి డాక్టర్ తనువుల జితేందర్ అని కొనియాడారు.ఆయన అధ్యక్షతన మరిన్ని కార్యక్రమాలను చేపడతామని ఈ సందర్భంగా డాక్టర్.పస్తం సైదులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ లు శివ,కొండ్లే ఉమేష్,అంకం సురేష్,నల్లం శ్రీనివాస్,మహంకాళి శ్రీనివాస్, మంగళపల్లి నాగరాజు,అనిల్,కిన్నెర చిన్న గురువయ్య,నర్కుటి రామరాజు,చార్ల సాంబశివుడు, తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం మనుగడకు పత్రికారంగం ఓ ప్రధాన పట్టుగొమ్మ

**- జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరాంకుశం రఘు నారాయణ**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్28:** ప్రజాస్వామ్య భారతం లో ప్రజాహితాన్ని ఆశిస్తూ, నిస్వార్థంగా వారికి సారధ్యం వహిస్తూ వారిలో నిత్య చైతన్య భావజాల వ్యాప్తి కోసం నిరంతరాయంగా జన సంక్షేమమే తమ మెరుగైన మేలైన ఎజెండాగా దృష్టి నిలిపి వారి వారి శాశ్వత ప్రయోజనాలను కాపాడే దిశగా అడుగులు వేస్తూ, ఎప్పటికప్పుడు ఆయా ప్రత్యేక అంశాలపై భావజాల ఉద్యమం నడపటానికై ఊతమిస్తూనే ప్రజాస్వామ్యదేశంలో ప్రజా సమస్యలను ముందుకు తీసుకుపోవడంలో పత్రికలు ప్రధాన పాత్ర పోషిస్తాయనుటలో సందేహం లేదు.ఈ వాతావరణమే స్వర్ణ భారతానికి శ్రీరామరక్ష అని కూడా చెప్పవచ్చు. అంటే భావ దారిద్ర్యం నుండి ప్రజలను అనునిత్యం చైతన్య పరుస్తూనే...కుల,వర్గ,మత,భాష,ప్రాంతీయ భేదాల వల్ల ఒరిగే అనర్థాలను ఎండగడుతూనే,వారిలో భావ విప్లవాల ఉద్యమం వెట్కపు జాగరూకులను చేయటంలో పత్రికలు ప్రధాన పాత్రను పోషిస్తున్నాయనుటలోనూ ఎలాంటి సందేహమూ లేదు.ప్రభుత్వాల పనితీరును నిశితంగా పరిశీలిస్తూనే,అభివృద్ధి పేరున జరుగుతున్న అవినీతి కుంభకోణాలను ఎండగడుతూనే... బడితే ఉన్నవానిదే బర్రె అనే కండబలం నినాదానికి నూకలు చెల్లేలాగా తాడిత పీడిత,జనగొంతుకగా పత్రికలు మారి వారి న్యాయ పోరాటాలకు మద్దతునిస్తూ,నైతిక బలాన్నిస్తూ,అనైతికను నిలదీస్తూ,దోపిడీని ఎదుర్కొనే సత్తాను వారిలో ఉద్దీపన చేయగలిగే దిశగా పత్రికా రంగం నిర్వహించే పాత్ర ఓ మకుటాయమాన ప్రస్థానమని చెప్పాల్సి ఉంటుంది.శత్రు దేశాల పన్నాగాలను దేశ అంతరంగిక భద్రతకు ఏర్పడే ముప్పు లేదా పొంచి ఉన్న ప్రమాదాలపై నిరంతరం అప్రమత్తులను చేసే ఒక జవాబుదారీపాత్రను పత్రికలు పోషిస్తున్నాయనేది ఓ వాస్తవం.పెట్టుబడిదారీ వ్యవస్థతో వచ్చే అనర్థాలను,బూర్జువా పరిపాలకుల చోర తంత్రాన్ని నిగ్గదీసే కోణంలోనూ పత్రికలదే అగ్రస్థానమని చెప్పవచ్చు.ఇది ఒక కోణమైతే,పత్రికలకు ఉన్న పరిమిత భావస్వేచ్ఛను అడ్డం పెట్టుకొని పరిపాలకుల చేతుల్లో కీలుబొమ్మలుగా మలచబడి,బ్యూరోకాట్ల కనుసన్నల్లో నడవడం వారి వారి స్వార్థబుద్ధికి ఇదొక మచ్చుతునక.అంతేకాక ఇదొక చారిత్రాత్మకతప్పిదమని కూడా చెప్పక తప్పదు.ఈ కోణం,ఈ భావ దారిద్ర్యం పత్రికారంగానికి ఓ పెను సవాల్ అనవచ్చు.ప్రస్తుతం మన దేశం అభివృద్ధి చెందుతున్న దేశమైనప్పటికిని,అతి త్వరలో అభివృద్ధి చెందిన దేశంగా మారే కోణంలో విద్య,వైద్య,న్యాయ, వ్యవసాయిక శాస్త్ర సాంకేతిక రంగాలలో శీఘ్రగతిన అభివృద్ధి జరగాలంటే,పత్రికల పాత్ర కీలకం. ప్రభుత్వపరంగా జరిగే అనర్థాలను ఎత్తి చూపడంలో వారికున్న అపారమైన రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా, మరింత పారదర్శకంగా పరిఢవిల్లాలని ఆశిద్దాం.ఇది మన ఆరోగ్య ప్రజాస్వామ్య భారతానికి మరింత పుష్టినిస్తుంది.నాణ్యతతో కూడిన వేగవంత అభివృద్ధికి దోహదపడుతుంది.

# ఘనంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్28:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మహబూబాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి యువజన ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ,రాష్ట్ర,జిల్లా స్థాయిలలో యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే జిల్లాలో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.15 సంవత్సరాల నుండి 29 , సంవత్సరాల వయసు కలిగిన యువతీ,యువకులు ఈ పోటీలో పాల్గొనడం జరుగుతుందని,ఆరు విభాగాలలో ఫోక్ సింగింగ్,డాన్సింగ్,వ్యాసరచన పోటీలు,సోలో పర్ఫామెన్స్,లైవ్ కార్యక్రమాలు నిర్వహించి యువతలోని ప్రతిభను గుర్తించి రాష్ట్రస్థాయికి ఉత్తమ ప్రదర్శనలు పంపడం జరుగుతుందన్నారు.అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు విద్యార్థిని విద్యార్థులు ప్రతిభను నైపుణ్యతలను వెలికి తీయాలని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యా బోధనలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిడి గ్రౌండ్ వాటర్ సురేష్,జిల్లా యూత్ వెల్ఫేర్ అధికారి అనిల్ కుమార్,డిఇఓ వి. రాజేశ్వర్,సైన్ అధికారి,సంబధిత అధికారులకు పాల్గొన్నారు.



# అబుదాబి వేదికగా ఐఫా సినీ పండగ

## - సందడి చేసిన భారతీయ సినీ తారలు












ఐఫా 2024 సినీ పండగ అబుదాబి వేదికగా అంగరంగ వైభవంగా జరుగుతోంది. దక్షిణాది, ఉత్తరాది తారలు ఈ వేడుకలో సందడి చేస్తున్నారు. చిరంజీవి 'ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' పురస్కారం' అందుకోగా సమంత వుమెన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డును సొంతం చేసుకున్నారు. సినీరంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఐఫా అవార్డుల వేడుక అబుదాబి వేదికగా ఘనంగా జరగడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్, కోలీవుడ్ నుంచి నటులు హాజరై సందడి చేస్తున్నారు. స్టార్ నటులు సమంత, రానా, వెంకటేశ్, బాలకృష్ణ, చిరంజీవి, ఐశ్వర్య రాయ్ బచ్చన్, కృతి సనన్, కీర్తి సురేశ్, మృణాల్ ఠాకూర్, నాని, ఏఆర్ రెహమాన్, ఊర్వశి రౌతేల, షాహిద్ కపూర్ తదితరులు సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్‌గా మారాయి. గోల్డెన్ లెగసీ అవార్డును కరణ్‌జోహార్ చేతుల మీదుగా బాలకృష్ణ అందుకున్నారు. వేదికపై టాలీవుడ్ అగ్ర హీరోలైన చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్ సందడి చేశారు. ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఔట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా– చిరంజీవిఔట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఆఫ్ ఇండియన్ సినిమా – ప్రియదర్శన్, ఉమెన్ ఆఫ్ ది ఇయర్ – సమంత గోల్డెన్ లెగసీ అవార్డు – బాలకృష్ణ, ఉత్తమ చిత్రం (తమిళం) – జైలర్‌కు దక్కాయి.

# దేవరలో జాన్వీ నటనకు బాయ్‌ఫ్రెండ్ ఫిదా



ఎన్టీఆర్– జాన్వీకపూర్ జంటగా నటించిన చిత్రం 'దేవర' శుక్రవారం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీనిని జాన్వీకపూర్ బాయ్‌ఫ్రెండ్ శిఖర్ పహరియా వీక్షించారు. జాన్వీ యాక్టింగ్‌కు ఆయన ఫిదా అయ్యారు. ఆమె స్క్రీన్ ప్రజెన్స్‌కు మైమరిచిపోయారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'దేవర' నుంచి జాన్వీకపూర్ ఫొటో షేర్ చేసిన ఆయన.. 'నేనేమైనా కలలో ఉన్నానా?' అని కామెంట్ చేశారు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని బాగా ఆకర్షిస్తోంది. మీ రిలేషన్ గురించి త్వరగా అనౌన్స్ చేయండి అంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్‌కుమార్ షిండే మనవడు శిఖర్‌తో జాన్వీ డేటింగ్‌లో ఉన్నట్లు ఎంతోకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. బీటౌన్‌లో జరిగే పార్టీలు, తిరుమలకు కలిసి వెళ్లి రావడంతో ఈ ప్రచారం జోరందుకుంది. 'మైదాన్' ప్రమోషన్స్‌లో అతడి నిక్‌నేమ్‌తో కూడిన నెక్లెస్‌ను జాన్వీ ధరించడంతో ఆ వార్తలకు బలం చేకూరినట్లైంది. 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో.. 'మీ స్పీడ్ డయిల్ లిస్ట్‌లో ఎవరి నంబర్లు ఉంటాయి?' అని హోస్ట్ ప్రశ్నించగా తన తండ్రి, చెల్లి, శిఖర్ పేరు చెప్పారు జాన్వీ. ఫ్లోలో ఆమె ఆ పేరు చెప్పడంతో వీరిద్దరి మధ్య మంచి రిలేషన్ ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తంచేశారు.'దేవర' విషయానికి వస్తే.. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ తెరకెక్కించిన యాక్షన్ డ్రామా ఇది. జాన్వీకపూర్ కథానాయిక. ఇందులో ఆమె తంగం పాత్రలో కనిపించారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం తొలిరోజు మంచి వసూళ్లు అందుకున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు రూ.77 కోట్లు రాబట్టినట్లు టాక్.




# అమరన్...మేజర్ ముకుంద వరదరాజన్ జీవితం

శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటిస్తోన్న చిత్రం 'అమరన్' . ఉగ్ర దాడిలో అమరుడైన మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవితం ఆధారంగా దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి రూపొందిస్తున్న చిత్రమిది. శివ కార్తికేయన్ ముకుంద్ పాత్ర పోషిస్తుండగా ఆయన సతీమణి ఇందు రెబెకా పాత్రలో సాయిపల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సాయిపల్లవి రోల్‌ను పరిచయం చేస్తూ చిత్రబృందం శుక్రవారం ఓ స్పెషల్ వీడియో షేర్ చేసింది. ఇందుగా సాయిపల్లవి యాక్టింగ్ చూసి సినీప్రియులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె వారికి ధన్యవాదాలు చెప్పారు. అనంతరం తన రోల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేను ఇప్పటివరకూ బయోపిక్‌లో నటించలేదు. వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ.. పాత్రను అర్థం చేసుకొని.. దానికి అనుగుణంగా వర్క్ చేశా. భావోద్వేగాలకు పూర్తి న్యాయం చేయాలనుకునేదాన్ని. 'అమరన్' ఆఫర్ వచ్చిన తర్వాత ఈ రోల్‌కు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలనుకున్నా. ముకుంద్ సతీమణి ఇందు రెబెకాను కలిశా. ఆమెతో ఎన్నో విషయాల గురించి మాట్లాడా. పాత్రకు సంబంధించిన ఎమోషన్స్ గురించి అవగాహన పొందా అని సాయిపల్లవి తెలిపారు. శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్' అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ జీవిత కథ ఆధారంగా రూపొందిన చిత్రమిది. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై కమల్‌హాసన్ దీనిని నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ స్వరాలు అందిస్తున్నారు. ఆర్మీ ఆఫీసర్ పాత్ర పోషించేందుకు తొలుత చాలా కష్టమనిపించిందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు శివ కార్తికేయన్. కశ్మీర్ వెళ్లి సైనికుల బాధ్యతల గురించి తెలుసుకున్నానని, వారి కష్టం ముందు తాను పడిన శ్రమ తక్కువ అనిపించిందన్నారు. 'అమరన్' కథ విన్నాక నిద్ర పట్టలేదని, ఎలాగైనా ఆ స్టోరీని తెరకెక్కించాలని నిర్ణయించుకున్నట్టు గతంలో ఓ ప్రెస్‌మీట్‌లో తెలిపారు. అక్టోబరు 31న తెలుగు, తమిళంలో విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లో సుధాకర్ రెడ్డి, నిఖిత రెడ్డి సంయుక్తంగా శ్రేష్ట్ మూవీస్ పతాకంపై విడుదల చేస్తున్నారు.



# మహేశ్‌బాబుతో సినిమా.. మౌనంగా రాజమౌళి

టాలీవుడ్ జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో చేయబోతున్న సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రీ ప్రొడక్షన్ వర్క్ తో పాటు టెస్ట్ షూట్ సైతం జరుగుతున్నట్లుగా సమాచారం అందుతోంది. దాదాపు నాలుగు నుంచి అయిదు నెలల పాటు ఈ ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగనున్నట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత షూటింగ్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకు మహేష్ బాబు, రాజమౌళి కాంబో మూవీ గురించి వచ్చిన వార్తలు అన్నీ ఎవరికి వారు ఊహించుకున్నవే. ఒక్కటి కూడా అధికారికంగా మేకర్స్ నుంచి రాలేదు. మహేష్ బాబుతో చేయబోతున్న సినిమా విషయమై నోరు విప్పడం లేదు. ఈ మధ్య కాలంలో మహేష్ బాబు జుట్టు బాగా పెంచి కనిపిస్తున్నారు. కనుక రాజమౌళి సినిమాలో మహేష్ బాబు జుట్టు, గడ్డం తో కనిపిస్తాడనే విషయం మాత్రం స్పష్టత వచ్చింది. ఇతర ఏ విషయాల గురించి రాజమౌళి నుంచి స్పందన రాలేదు. ఎన్టీఆర్ దేవర సినిమా విడుదల అయింది. ఆ సినిమా విడుదల సందర్భంగా రాజమౌళి థియేటర్ కు ఫ్యామిలీతో సహా వెళ్లారు. సినిమా థియేటర్ లో ఒక మహేష్ బాబు అభిమాని బాబుతో సినిమా ఎప్పుడు అంటూ రాజమౌళిని ప్రశ్నించారు. సినిమా ఎప్పుడు మొదలు పెట్టబోతున్నారు అంటూ సదరు అభిమాని అరిచినా రాజమౌళి కాస్త అటుగా చూసి చిరునవ్వు నవ్వి వదిలేశాడు తప్ప కనీసం నోరు విప్పలేదు. కొన్ని రోజుల క్రితం మత్తువదలరా 2 సినిమా ప్రమోషన్ లో భాగంగా మీడియా ముందుకు రాజమౌళి వచ్చారు. ఆ సమయంలోనూ రాజమౌళి ని మహేష్ బాబు సినిమా గురించి ప్రశ్నించిన సమయంలో పెద్ద కర్ర పట్టుకుని కొట్టేందుకు వచ్చారు తప్ప ఏ విషయం చెప్పలేదు. ఆ మధ్య ఒక అంతర్జాతీయ మీడియా ముందు మాత్రం తాను మహేష్ బాబుతో ఒక భారీ యాక్షన్ సినిమా తీయబోతున్నట్లు చెప్పుకొచ్చారు. మహేష్ బాబు గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సంక్రాంతికి వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. దాంతో రాజమౌళి తో చేయబోతున్న సినిమా అయినా మహేష్ బాబుకు బి÷–గగెస్ట్ బ్లాక్ బస్టర్ ను ఇస్తుందేమో అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభం అయిన తర్వాత అయినా రాజమౌళి నోరు విప్పుతాడా అనేది చూడాలి.

# తొలిరోజే దేవర కలెక్షన్లు హిట్టు

ఆర్‌ఆర్‌ఆర్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నందమూరి తారక రామరావు హీరోగా వచ్చిన చిత్రం దేవర. సోలో హీరోగా ఎన్టీఆర్ నుంచి ఆరేళ్ల తర్వాత వచ్చిన సినిమా.. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేసిన నాలుగో సినిమా.. ఎన్టీఆర్–కొరటాల కాంబినేషన్ లో వచ్చిన రెండో సినిమా.. శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ తెలుగు తెరకు పరిచయమైన సినిమా.. ఓవర్సీస్‌లో ప్రీసేల్‌లో అత్యంత వేగంగా మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిన తొలి సినిమా.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, భారీ అంచనాలు మధ్య ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'దేవర' మొదటిరోజే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించింది. వరల్డ్ వైడ్‌గా ఫస్ట్ రోజే రూ. 172 కోట్ల కలెక్షన్లు రాబట్టింది ఈ చిత్రం. దీంతో ప్రభాస్ ఆదిపురుష్ పేరిటా ఉన్న (రూ.140 కోట్ల) రికార్డును బద్దలు కొట్టింది. ఇకపోతే ఎన్టీఆర్ కెరీర్‌లో ఇది హైయెస్ట్ కలెక్షన్లు అని చెప్పుకోవచ్చు. ఇక రానున్న రెండు రోజులు వీకేండ్‌తో పాటు దసరా సెలవులు వస్తుండటంతో ఈ సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక డే1 అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాలలో చూసుకుంటే దేవర ఐదో స్థానంలో ఉంది. రూ. 223 కోట్లతో ఆర్‌ఆర్‌ఆర్ మొదటి స్థానంలో ఉండగా.. రెండో స్థానంలో బాహుబలి (రూ.217 కోట్లు) మూడో స్థానంలో కల్కి (రూ.180 కోట్లు) నాలుగో స్థానంలో సలార్ (రూ.178 కోట్లు) ఉన్నాయి.

